# Inauguration of Advanced Immunoassay Facility at AIIMS Bibinagar

## ఎయిమ్స్‌లో మెరుగైన వైద్య సేవలు

**ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా**

**గంటకు 200 పరీక్షలు చేసే ఇమ్యూనో అస్సే ఎనలైజర్ ప్రారంభం**



ఇమ్యూనో అస్సే ఎనలైజర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ అనుపమ, డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, జనవరి 7 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిధిలోని ఎయిమ్స్ దవాఖానలో క్లినికల్ బయో కెమిస్ట్రీ ల్యాబ్‌లో అధునాతన ఇమ్యూనో అస్సే ఎనలైజర్‌ను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ ప్రెసిడెంట్ డాక్టర్ గొట్టిముక్కుల అనుపమతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్ భాటియా మాట్లాడుతూ ఇమ్యూనోఅస్సే ఎనలైజర్ ద్వారా గంటకు 200 పరీక్షలు నిర్వహించవచ్చని, పరిశోధన కోసం హార్మోన్లు, ట్యూమర్, విటమిన్, ఇమ్యూనోలాజికల్ వంటి ప్రత్యేక పరీక్షలు కూడా చేయవచ్చని తెలిపారు. కొవిడ్ కేర్ సదుపాయాన్ని పెంపొందించడానికి ఏపీఐ ఎయిమ్స్‌కు ఇమ్యూనో అస్సే ఎనలైజర్‌ను అందించడం అభినందనీయన్నారు. కార్యక్రమంలో కొవిడ్ రిలీఫ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సుజీత్, అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్‌ఓ డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.

Source: Namaste Telangana Dated: 07-1-2022

# ఎయిమ్స్‌లో మెరుగైన వైద్య సేవలు

**ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా**

**గంటకు 200 పరీక్షలు చేసే ఇమ్యునో అస్సే ఎనలైజర్ ప్రారంభం**



ఇమ్యునో అస్సే ఎనలైజర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ అనుపమ, డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, జనవరి 7 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిధిలోని ఎయిమ్స్ దవాఖానలో క్లినికల్ బయో కెమిస్ట్రీ ల్యాబ్‌లో అధునాతన ఇమ్యునో అస్సే ఎనలైజర్‌ను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ ప్రెసిడెంట్ డాక్టర్ గొట్టిముక్కల అనుపమతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్ భాటియా మాట్లాడుతూ ఇమ్యునోఅస్సే ఎనలైజర్ ద్వారా గంటకు 200 పరీక్షలు నిర్వహించవచ్చని, పరిశోధన కోసం హార్మోన్లు, ట్యూమర్, విటమిన్, ఇమ్యునోలాజికల్ వంటి ప్రత్యేక పరీక్షలు కూడా చేయవచ్చని తెలిపారు. కొవిడ్ కేర్ సదుపాయాన్ని పెంపొందించడానికి ఏపీఐ ఎయిమ్స్‌కు ఇమ్యునో అస్సే ఎనలైజర్‌ను అందించడం అభినందనీయన్నారు. కార్యక్రమంలో కొవిడ్ రిలీఫ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సుజీత్, అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్ఓ డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.

Source: Nava Telangana Dated: 07-1-2022

# ఎయిమ్స్‌లో ఆధునాతన ఇమ్యూనోసెన్స్ సౌకర్యం



బీబీనగర్, జనవరి 7 ప్రభాతవార్త

బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో క్లినికల్ బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఆధునాతన ఇమ్యూనోసెన్స్ సదుపాయాన్ని శుక్రవారం అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ ప్రెసిడెంట్ డా।।అనుపమ గోటిముక్కల ప్రారంభించారు. ఏపీపిఐ కోవిడ్ కేర్ సదుపాయాన్ని పెంపొందించడానికి ఏయిమ్స్ బీబీనగర్‌కు బెక్‌మాన్ కౌల్టర్ డీఎస్ఐ 600 అనే ఆధునాతన ఇమ్యూనోసెన్స్ సిస్టమ్‌ను అందించింది. ఇవి ఎయ్స్‌లో ఆధునాత స్థాయి రోగి సంరక్షణ పరిశోధనకు విలువైనందిగా ఉంటాయన్నారు.

Source: Prabhatavaarta Dated: 07-1-2022

# దాతల సహకారం అభినందనీయం



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న అనుపమ, భాటియా

బీబీనగర్ : కోవిడ్ సేవలను పెంపొందించడానికి ఎయిమ్స్‌కు వైద్య పరికరాలను అందజేయడంలో దాతల సహకారం అభినందనీయమని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. గోటిముకల కోవిడ్ కేర్ సదుపాయం కోసం విరాళంగా అందజేసిన ఆధునాతన ఇమ్యునోఅస్సే సిస్టమ్, బెక్‌మాన్ కౌల్టర్ డీఎక్స్ఐ 600 అనే ల్యాబ్ మిషన్‌ను వికాస్ భాటియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 200 క్లిష్టమైన పరీక్షలను వెంటనే తేల్చే సామర్థ్యంఉన్న ఇది కోవిడ్ కేసుల నిర్వహణను మారుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఒరిగ్యిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ప్రెసిడెంట్ డాక్టర్ అనుపమ డాక్టర్ సుజీత్, మెడికల్ సూపర్‌డెంట్ నీరజ్ అగర్వాల్, మైక్రోబయాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ శ్యామల పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Sat, 08 January 2022
https://epaper.sakshi.com/c/65473595